కూకట్‌పల్లి క్లాస్‌లను.. వనపర్తిలో వినొచ్చు!

- జేఎన్టీయూలో లైవ్ ప్లేమింగ్ తరగతులు
- ఫ్యాకల్టీ కొరతను అధిగమించేలా చర్యలు

హైదరాబాద్, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ) : జేఎన్టీయూ కూకట్‌పల్లి క్యాంపస్‌లో ప్రొఫెసర్ల క్లాసులు చెబుతుంటారు.. ఐదే పాఠాలను జేఎన్టీయూ వనపర్తిలోని విద్యార్థులు ఎంచక్కా వినొచ్చు. వనపర్తి జేఎన్టీయూయే కాకుండా సిరిసిల్ల, మహబూబాబాద్, పాలేరు జేఎన్టీయూలోని విద్యార్థులంతా ఈ పాఠాలను సద్వినియోగం చేసుకోవచ్చు. ఇలాంటి అవకాశాన్ని జేఎన్టీయూ అత్యవసరంలో కల్పించనున్నది. ఇటీవలి కాలంలో జేఎన్టీయూకు అనుబంధంగా వనపర్తి, సిరిసిల్ల, పాలేరు, మహబూబాబాద్‌లో కొత్త ఇంజినీరింగ్ కాలేజీలను మంజూరుచేశారు. వీటిల్లో అంతంత మాత్రంగానే విద్యార్థులు చేరారు. అయితే ఇవి కొత్త కాలేజీలు కావడంతో కొన్నింటిలో ఫ్యాకల్టీ కొరత సమస్య వేధిస్తున్నది. దీంతో క్లాసులు సవ్యంగా సాగడంలేదు. సమస్యను తీర్చేందుకు వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకు వర్సిటీలోని స్టూడియో సేవలను వినియోగించుకోనున్నారు. గతంలో లక్షలాది రూపాయలు ఖర్చుచేసి జేఎన్టీయూలో స్టూడియోను నిర్మించారు. అధునాతన కెమెరాలు కొనుగోలు చేశారు. కానీ ఇవన్నీ నిరూపయోగంగా మారాయి. తాజాగా జేఎన్టీయూ కూకట్‌పల్లిలో ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాలని నిర్ణయించారు. ఆచార్యులు చెప్పే క్లాసులను లైవ్ ప్లేమింగ్ ద్వారా ప్రసారం చేస్తారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో సందేహాలను నివృత్తిచేసుకోవచ్చని ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫేక్ ఫ్యాకల్టీని అరికట్టేందుకు ఫ్యాకల్టీ ఫొటోలను కాలేజీల్లో ప్రదర్శించే యోచన చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ విధానం కొన్ని కాలేజీల్లో అమలవుతున్నదని, అన్ని కాలేజీల్లోని ఫ్యాకల్టీ ఫొటోలను ప్రదర్శించాలని ఆదేశాలిస్తామని తెలిపారు.

NAMASTHE TELANGANA

ఇంజినీరింగ్‌కు కొత్త సిలబస్

- ఆర్- 25 పేరుతో రూపకల్పన
- జేఎన్టీయూ కసరత్తు వేగవంతం
- ఏఐసీటీఈ, ఐఐటీ మద్రాస్ సహకారం
- జనవరి 7, 8 తేదీల్లో మేధోమథనం

హైదరాబాద్, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ) : మార్కెట్ ట్రెండ్స్, పరిశ్రమలు ఆశించిన నైపుణ్యాల ప్రకారం కొత్త సిలబస్ రూపకల్పనకు జేఎన్టీయూ కసరత్తు ముమ్మరం చేసింది. వర్సిటీ పరిధిలోని అన్ని కోర్సుల కరికులాన్ని మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నది. ఆర్-25 పేరుతో కొత్త సిలబస్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. ఇందుకు అఖిల భారత సాంకేతిక విద్యామండలి(ఏఐసీటీఈ)మాడల్ కరికులం, ఐఐటీ మద్రాస్‌లో నిర్వహిస్తున్న కోర్సుల సిలబస్‌ను ప్రామాణికంగా తీసుకుని కొత్త సిలబస్‌ను రూపొందించనున్నారు. జేఎన్టీయూలో ప్రతి మూడేండ్లకోసారి సిలబస్ మార్చడం ఆనవాయితీ. ఆర్-22 పేరుతో మూడేండ్ల క్రితం సిలబస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సిలబస్ గడువు ముగియనున్నది. తాజాగా ఆర్-25 పేరుతో కొత్త సిలబస్‌ను రూపొందించనున్నారు. జేఎన్టీయూ ఆచార్యులు ఇప్పటికే కొంత మాడల్ సిలబస్‌ను రూపొందించారు. అందులో మార్పులు.. చేర్పులు చేసి, పూర్తిస్థాయి సిలబస్‌ను రూపొందించనున్నారు. ఇందుకోసం 7న నోవాటెల్ హోటల్లో ఇండస్ట్రీ వర్గాలతో, 8న కాలేజీల ప్రిన్సిపాళ్లు, ఆచార్యులతో మేధోమథనం నిర్వహిస్తారు. సెమినార్‌కు ఆటానమస్, అఫిలియేటెడ్ కాలేజీల ప్రిన్సిపాళ్లు, ఆచార్యులను ఆహ్వానించారు. మేజర్, మైనర్ డిగ్రీలు, ఎమర్జింగ్ కోర్సుల సిలబస్‌ను మార్చడంపై దృష్టిసారించినట్లు జేఎన్టీయూలోని ఓ సీనియర్ ప్రొఫెసర్ తెలిపారు. ఎన్‌ఈపీని అనుసరించి, విద్యార్థుల అభిరుచులు, పరిశ్రమ అవసరాల మేరకు కొత్త సిలబస్ ఉంటుందని ఆయన తెలిపారు.

రీసెర్చ్ కల్చర్‌పై ఫోకస్

కొత్త సిలబస్ రూపకల్పన ఏకపక్షంగా ఉండదు. అందరి సలహాలు స్వీకరిస్తాం. మంచి ఎక్కడున్నా తీసుకుంటాం. ఈ సారి ఐఐటీ మద్రాస్, ఏఐసీటీఈ సంస్థల ప్రతినిధులను ఆహ్వానించాం. ఇంజినీరింగ్, ఫార్మా పరిశ్రమ వాటిని సైతం భాగస్వామ్యం చేస్తున్నాం. రీసెర్చ్ కల్చర్‌ను మరింతగా ప్రోత్సహించాల్సి ఉంది. ఈ దిశలోనే సిలబస్ ఉంటుంది. ఇంటర్న్‌షిప్‌లు, కోర్సు పూర్తిగానే ఉద్యోగం కల్పించే అత్యుత్తమ సిలబస్‌ను అందుబాటులోకి తీసుకురావాలనుకుంటున్నాం. - ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, జేఎన్టీయూ వీసీ

NAMASTHE TELANGANA

జేఎన్‌టీయూలో ప్రతి సోమవారం 'క్లీన్ అండ్ గ్రీన్'

ANDRAJYOTHI